లింగంపేటలో ఉచిత పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర - లక్కవరపుకోట : మండలం లోని లింగంపేట గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించినట్లు జిల్లా బహుళార్థ పశు వైద్యశాల ఉపసంచాలకులు డాక్టర్ మహాలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని సందర్శించిన సందర్భంగా మాట్లాడుతూ 10 కృత్రిమ గర్భాధారణ ఇంజక్షన్లు, 35 చూలు తనిఖీలు, 34 గర్భ కోసం వ్యాధులకు చికిత్సలు, 29 సాధారణ చికిత్సలు, 71 పేయ్య ల కు,160 పద్ద లకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. (జనవరి 14 నుంచి 30 వరకు) జంతు సంక్షేమ పక్షోత్సవాలు సందర్భంగా పాడి రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం పశు వైద్యాధికారి డాక్టర్ కోరాడ గాయత్రీ దేవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరం జిల్లా పశువ్యా ది నిర్ధారణ చాలా ఏడి డాక్టర్ రాంప్రసాద్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యశాల సిబ్బంది, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు తక్షణమే కూలి రేట్లు పెంచాలి

సివిల్ సప్లై హమాలీ సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షులు,

ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి పి కామేశ్వరరావు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఎన్నో ఏళ్లుగా అది తక్కువ ధరలతో పేదలకు నిత్యవసర వస్తువులను చేరవేసేందుకు కీలక పాత్ర పోషిస్తున్న సివిల్ సప్లై హమాలీ కార్మికులకు తక్షణమే కూలి రేట్లు పెంచాలని సివిల్ సప్లై హమాలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి కామేశ్వరరావు డిమాండ్ చేశారు శుక్రవారం దాసన్నపేట వద్ద ఉన్న సివిల్ సప్లై గోడౌన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి పేదవాళ్లకు రేషన్ ద్వారా సరఫరా అవుతున్న నిత్యవసర వస్తువులకు కీలక పాత్ర పోషిస్తున్న సివిల్ సప్లై హమాలీలకు నిరంతరం అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై శాఖ ద్వారా సివిల్ సప్లైస్ హమాలీ కార్మికులకు కూలి రేట్లు పెంచడానికి ఒప్పందం కుదిరినప్పటికీ నేటికీ దీనిపై జీవో జారీ చేయకపోవడం అన్యాయం అన్నారు. 1-1-24 అగ్రిమెంట్ జరిగినప్పటికీ నేటికీ దానిని ఆచరణ లోకి తీసుకు రాకపోవడం వలన కార్మికులంతా తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు అన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే దీనిపై జీవో జారీ చేయాలన్నారు వీరికి బకాయి పద్ద ఏరియర్స్ వెంటనే ఇవ్వాలన్నారు ప్రభుత్వం కార్మికులను పట్టించుకోకుంటే నిరవధికంగా పని నిలుపుదల చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకై ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉండాలి

పిఎసిఎస్ ఉద్యోగుల సంఘం

జిల్లా గౌరవాధ్యక్షుడు కామేశ్వరరావు

విశాలాంధ్ర - విజయనగరం : ఉద్యోగుల హక్కులను సాదించేందుకు చేపట్టే ఎంతటి ఉద్యమానికైనా ఉద్యోగులు సిద్ధంగా ఉండాలని జిల్లా పిఎసిఎస్ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షుడు పి.కామేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం పిఎసిఎస్ ఉద్యోగుల సమావేశం పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయం అమర్ భవన్‌లో నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన ఉద్యోగులనుద్దేశించి కామేశ్వరరావు పలు విషయాలను వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎఐటియుసి యూనియన్ అనుభంద సంఘమైన జిల్లా పిఎసిఎస్ ఉద్యోగుల సంఘం బలోపేతానికి అందరం కృషి చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు రెడ్డి సత్యారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రస్తావించారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో 90 పిఎసిఎస్‌లు ఉన్నాయని, వీటిలో 2019లో జాయిన్ అయిన దాదాపు 102 మంది ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేసారు. 2019, 24 లకు సంభందించి రెండు పిఆర్‌సిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరారు. పిఎసిఎస్‌లలో 62 ఏళ్ళ ఉద్యోగుల వయో పరిమితిని పెంచాలని డిమాండ్ చేసారు. పిఎసిఎస్‌లను కంప్యూటీకరణ పేరుతోనూ ఇతర పనులతోనూ ఉద్యోగులపై వత్తిడి పెంచుతున్నారని, దీని కారణంగా అనేకమంది దీర్ఘకాలిక రోగులుగా మారు తున్నారని అన్నారు. తమ సమస్యలను పరిష్క రించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడపై ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈసమావేశంలో జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.రామునాయుడు, రాష్ట్ర నాయకులు డి.నారాయణరావు, వి.సత్య నారా యణ, ఆర్‌విఎ నాయుడు, ఎం.బలరాం నాయుడు, ఎవి.సత్యనారాయణ తదితరులు పాల్గొని మాట్లాడారు.

బాలికల సాధికారిత, సమానత్వం కోసం లక్ష్యంగా కృషి చేయాలి

విశాలాంధ్ర - విజయనగరం : బాలికల సాధికారిత, సమానత్వం సాధన దిశగా జరిగే కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బ్యానర్లపై కలెక్టర్ సంతకం చేశారు. అనంతరం మాట్లాడుతూ బాలికల రక్షణను మనందరి బాధ్యతగా భావించాలన్నారు. సామాజిక, ఆర్థిక, ఆరోగ్యపరంగా బాలికల ఉన్నతికోసం సమిష్టిగా చర్యలు చేపట్టాల్సి వుందన్నారు.రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ కేశలి అప్పారావుతో కలసి బాలికల రక్షణకు సంబంధించి హెల్ప్ లైన్ నెంబర్లను తెలియజేసే పోస్టర్లను కలెక్టర్ విడుదల చేశారు.జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ కూడా బాలికా దినోత్సవ బ్యానర్‌లపై సంతకం చేశారు. జిల్లాలోని బాలికలందరికీ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉజ్వల భవిష్యత్తు కోసం బాలికలకు సాధికారిత కల్పించడం అనే అంశంపై ఈ ఏడాది జాతీయ బాలికా దినోత్సవం నిర్వహిస్తున్నట్టు స్త్రీశిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు డైరక్టర్ సుధారాణి చెప్పారు. ఈరోజు నుంచి మార్చి 8వ తేదీ వరకు జిల్లాలో వివిధ రకాల కార్యక్రమాలను చేపడుతున్నట్టు వెల్లడించారు. బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, లింగ సమానత్వం అనే అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.జీవనరాణి మాట్లాడుతూ ఆడబిడ్డను రక్షించుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఆడబిడ్డను కాపాడదాం, అమ్మతనాన్ని భావితరాలకు అందిద్దామని చెప్పారు. ఈ సందర్భంగా బాలికలను రక్షిద్దాం, బాలికను చదివిద్దాం అనే ప్రతిజ్ఞను కలెక్టరేట్ వద్ద చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు చిట్టి బాబు, పలువురు జిల్లా అధికారులు పాల్గొని సంతకాలు చేశారు.

రెండు గ్రామాల్లో పశువైద్య శిబిరాలు

విశాలాంధ్ర - దత్తిరాజేరు : మండలంలో గల ఎస్ బూర్జివలస, చిన్నకాద గ్రామాల్లో పశు వైద్యాధికారులు దినేష్, అవినాష్ ఆధ్వర్యంలో శుక్రవారం పశు వైద్య శిభిరాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిభిరాలను రైతులు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. పశువులుకు ఇందులో పశువులుకు గర్భ కోస సంబంధ వ్యాధులకు చికిత్సలు, గొర్రెలుకు, మేకలకు నట్టల నివారణ మందులు, వ్యాక్సినేషన్లు వేయడం జరుగుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పశువైద్య సిబ్బంది, రైతు లు తదితరులు పాల్గొన్నారు.

25 మంది విద్యార్థులకు మెటీరియల్ వితరణ

విశాలాంధ్ర - జామి : మండల కేంద్రమైన జామిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులలో నిరుపేద విద్యార్థులైన 25మందికి పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఆళ్ల రాము పదో తరగతికి సంభందించిన మెటీరియల్‌ను అందజేసారు. తనసొంత నగదుతో కొనుగోలు చేసిన ఈ మెటీరియల్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడనుంది. రానున్న పరీక్షలకు విద్యార్థులను సమాయత్తం చేయడంతోపాటు వారికి పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించేందుకు మోడల్ పరీక్షా పేపర్లును అందజేసారు. ఈ పుస్తకాలను హెచ్ఎం అబ్దుల్ రహమాన్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేసారు. ఈ మెటీరియల్‌పై పట్టు సాదిస్తే పదోతరగతి పరీక్షలలో మంచి ఉత్తీర్ణతను విద్యార్థులు సొంతం చేసుకుంటారని హెచ్ఎం తెలిపారు.

ఈ రోడ్డులో వెళ్లాలంటే కంపు కొడుతుంది సారూ.. సమస్య పరిష్కరించండి

విశాలాంధ్ర - రాజాం : రాజాం మున్సిపాలిటీ పరిధి చీపురుపల్లి రోడ్డులో బొబ్బిలి జంక్షన్ వద్ద ఉన్న మసీదు నుండి షిరిడిసాయిబాబా గుడి మధ్యలో ఉన్న ఎర్ర చెరువు గట్టుకు ఆనించి మెయిన్ రోడ్డుపై ఉన్న కాళీ ప్రదేశం అంతా చెత్తాచెదారాలతో దుర్గంధ భరితంగా ఉంది. దీనికి కారణం ఉదయం తెల్లవారుజాము నుండి ఆకుకూరలు, కూరగాయలు ఇలా పలు వ్యాపారాలు జరుగుతూ ఉంటాయి. అవి మిగిలిపోయిన, పాడైపోయిన వ్యర్థపదార్థాలను ఈ వ్యాపారస్తులు అక్కడే విసిరేసి వెళ్ళిపోతూ ఉంటారు. రాత్రి అయితే పరిసర ప్రాంతాల నుండి పిల్లలు, వృద్ధులు, పలువురు వచ్చి అదే ప్రాంతంలో మల, మూత్ర విసర్జనలు చేస్తుండటంతో ఆ రోడ్డులో ప్రయాణించే వారికి కంపు కొడుతుండడంతో ఆ రోడ్డులో వెళ్లేవారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇలాగే మున్సిపాలిటీ పరిధిలో కొన్ని ప్రాంతాల్లో ఇటువంటి సమస్య గతంలో ఉన్నప్పుడు అధికారులు స్పందించి ఆయా ప్రాంతాల్లో అధికారులు బోర్డులు ఏర్పాటు చేయడంతో సమస్యను నివారించ గలిగారు కావున అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో ఈ సమస్యపై స్పందించి చర్యలు తీసుకుంటారని రోడ్డుపై వెళ్లే బాటచారులు కోరుకుంటున్నారు

బాలికల భద్రతకు భరోసా కల్పిద్దాం : జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లా చైల్డ్ రైట్స్ ఫోరమ్ మరియు ప్రజల సంస్థ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకుని జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ మాట్లాడుతూ బాలికలకు భద్రత కల్పించడం ప్రతి ఒక్కరి భాధ్యత అని అన్నారు. బాలికల భద్రత ఆరోగ్యం విద్య ప్రతి ఒక్కరు పొందుకోవాలని చెప్పారు బాలికలపై ఎటువంటి వివక్షత లేకుండా చూడాలని బాలికలందరూ బడిలో ఉండేటట్లు చేయాలని చెప్పారు బాలికల భద్రతకు సంబంధించిన సమస్య వచ్చినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ పోలీసులకు 100, చైల్డ్ లైన్ 1098, ఎమర్జెన్సీ నెంబర్ 112 కు నేరుగా సంప్రదించవచ్చు తెలియజేసారు. బాలికలందరూ విద్య ఆరోగ్య సేవలు అందుకునేలా చూడాలని అన్నారు, ప్రభుత్వము స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో బాలికల భద్రతకు బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. గోడ పత్రికను రూపొందించి, బాలల భద్రతకు కృషి చేస్తున్న చైల్డ్ రైట్స్ ఫోరమ్ ప్రతినిధులను అభినందించారు. ఫారం ఫర్ చైల్డ్ రైట్స్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్‌ను అభినందించారు. డిజిటడ్ ఫారం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కన్వీనర్ ఈ చిట్టిబాబు మాట్లాడుతూ బాలలపై అత్యాచారాలు, లైంగిక దాడులు, లైంగిక వేధింపులు, రోజురోజుకు పెరుగుతున్నట్లు కైలాష్ సత్యార్థి ఫౌండేషన్ నిర్వహించిన అధ్యయన నివేదికలు చెప్తున్నాయని అన్నారు. బాలల జరిగే లైంగిక హింస, అత్యాచారాలను నిర్మూలనకు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, యాజమాన్యాలుకు వివిధ రకాల అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆడపిల్ల పై వివక్షత లేకుండా చూడాలని అన్నారు. స్త్రీ శిశుసంక్షేమశాఖ పథక సంచాలకులు సుధారాణి మాట్లాడుతూ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణకు అనేక సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైఫ్ ట్రీస్ టస్ట్ చైర్మన్ గర్భాపు రామారావు, హ్యూమన్ రైట్స్ అసోసియేట్ జిల్లా అధ్యక్షుడు భవిరెడ్డి శంకరరావు, ప్రజ్వల సంస్థ ప్రతినిది పీరుబండు సత్య వతి, మౌంట్ ఫోర్ట్ సోషల్ ఇన్స్టిట్యూట్ కోర్డినేటర్ కెవరలక్ష్మి,వివిధ చైల్డ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

28న కలియుగ భీముడు కోడి రామ్మూర్తి ఆరాధనోత్సావం

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : ఈ నెల 28న కలియుగ భీముడు కోడి రామమూర్తి ఆరాధనోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని అభినవ భీమ పెద్ది లక్ష్మి నారాయణ గారు తెలిపారు. ఈ సందర్భంగా కోడి రామ్మూర్తి గారు చిత్రపటంతో, మేళతాలాతో తోఊరేగింపు, జిల్లాస్థాయి క్రీడా పోటీలు, ప్రముఖలకు, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు సన్మానం కార్యక్రమం నిర్వ హిస్తున్నామనీ అంతా పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

సీతంలో పరిశోధనా పత్రాలు రచన, అవగాహన, వివిధ పరిశీలనలు అనే అంశంపై సెమినార్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో పరిశోధనా పత్రాలు రచన, అవగాహన, వివిధ పరిశీలనలు అనే అంశంపై" సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, మేనేజింగ్ డైరెక్టర్ ఎమ్.ఎస్.హెచ్. రీసెర్చ్ అకాడమీ, పుదుచ్చేరికి చెందిన టి.రాజసంతోష్ కుమార్ విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " పరిశోధన పత్రాలు ఎలా రాయాలో, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, పేపర్ పబ్లికేషన్స్ ఎలా చేయాలి,పరిశోధన పత్రం మొక్క కీలక పరిశీలనలు మరియు ప్రధాన అంశాలు గురించి వివిధ మెలుకువలను గురించి అధ్యాపకులందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ డాక్టర్, మజ్జి శశిభూషణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రాము మూర్తి, డీన్ అకడమిక్స్ డాక్టర్. వై.నరేంద్ర కుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఘనంగా కేజీబీవీలో అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో శుక్రవారం కుమ్మరి పేట కేజీబీవీలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాడంగి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో ఆర్ రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు అందరూ మంచి అధికారులుగా భవిష్యత్తులో అవ్వాలని ఆయన తెలిపారు. ఐసిడిఎస్‌పి ఓ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ నేటి బాలికలు రేపటి భావి భారత్ పౌరులని ఆమె తెలిపారు. ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్యక్రమాలు ఆడపిల్లల హక్కులు గూర్చి పెట్టినవని ఈ కార్యక్రమాలను బాలికలందరూ వినియోగించుకోవాలని ఆమె కోరారు. పలు ఆటలు పోటీల్లో గెలుపొందిన బాలి కలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు ఉషారాణి, వెంకటలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగులు వినూత్న ప్రచారం

విశాలాంధ్ర - రాజాం : శుక్రవారం ఉదయం రాజాం పట్టణం ప్రధాన రహదారి పై ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఉద్యోగులు విన్నుత ప్రచారం. డిపాజిట్లపై అత్యధిక వడ్డీ, డిపాజిట్లు పై అన్ని బ్యాంకులు కన్నా అత్యధిక వడ్డీ అని కస్టమర్లను ఆకర్షించేందుకు విన్నుతమైన రీతిలో బ్యాంకు ఉద్యోగులు ప్లకార్డ్స్ పట్టుకొని ప్రచారం చేస్తు, ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజల వినియోగించుకోవాలని కోరుచున్నారు.

పరిశ్రమలు వస్తే ఉపాధి అవకాశాలు కలుగుతాయి : ఎంపీ శ్రీ భరత్

విశాలాంధ్ర - లక్కవరపుకోట : పరిశ్రమలు వస్తే నిరుద్యోగ సమస్య తీరి ఉపాధి అవకాశాలు కలుగుతాయని విశాఖ ఎం.పి. శ్రీభరత్ అన్నారు. రూ.20.8 లక్షల రూపాయల నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రమును ప్రారంభించి, నర్సంపేట నుంచి కుమ్ము పల్లి వెళ్ళు 800 మీటర్లు గల రహదారి మార్గం ఉపాధి హామీ నిధులు రూ.50 లక్షల రూపాయలు తో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్.జి. పేటకు దగ్గరలో రెండు పరిశ్రమలు ఉన్నాయని వీటిని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. సచివాలయ పరిధిలో ఉన్న వైద్య ఆరోగ్య వెల్నెస్ సెంటర్ను ప్రారంభమైన సందర్భంగా పరిశ్రమ యాజమాన్యం తరచూ వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తాయని ఆయన తెలిపారు. అనంతరం తిరుమల ఫామ్ హౌస్‌లో నిర్మించిన ఎల్. జి. రిసార్ట్ ను ప్రారంభించారు. ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ ఆర్జీపేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి, సామాజిక భావన నిర్మాణానికి గ్రామస్తులు విన్నపం మేరకు ఎంపి దృష్టికి తీసుకువెళ్లి త్వరలో నిధులు మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కేబీఏ రాంప్రసాద్, రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప కృష్ణ, జనసేన పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు వదిన సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గేదెల అప్పన్న దొర, శ్రీరాంపురం సీనియర్ నాయకులు వి శేషవతారం, మా మహామాయ కర్మాగారం ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు తుంపాల అప్పన్న దొర, నర్సంపేట సర్పంచ్ గొర్లె చల్లమనాయుడు, మాజీ ఎంపీటీసీ సభ్యులు భూమిరెడ్డి సతీష్, భూమిరెడ్డి నరసింహమూర్తి, ఎల్జి రిసార్ట్ మేనేజర్ గోపాలరావు తదితరులు పాల్గొన్నారు

కర్పూరి ఠాగూర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : భారతరత్న అవార్డు గ్రహీత కర్పూరి ఠాగూర్ 101వ జయంతి వేడుకలను శుక్రవారం విజయనగరం పట్టణంలోనే అంబేద్కర్ జంక్షన్లోనే అంబేద్కర్ భవన్లో నాయి బ్రాహ్మణ సంఘం మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కర్పూరి ఠాగూర్ చిత్రపటానికి పూలమాలవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టీవి దుర్గారావు మాట్లాడుతూ కార్పొరేట్ ఠాగూర్ ఎస్టీ ఎస్సీ బీసీల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేశారని బిసి ఎంబిసిల కోసం 27% రిజర్వేషన్లు అమలు చేశారు అన్నారు బీహార్ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిగా డిప్యూటీ సీఎం గా ముఖ్యమంత్రిగా రెండుసార్లు పనిచేస్తారని కర్పూరి ఠాగూర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని మద్యపాన నిషేధం పూర్తిగా అమలు చేశారన్నారు హిందీ మీద మక్కువతో మెట్రిక్యులేషన్ పరీక్షల్లో తప్పనిసరిగా ఇంగ్లీష్ ఉండాలన్న నిబంధనను తొలగించాలని ముఖ్యమంత్రిగా రెండుసార్లు పదవిలో ఉన్నా కూడా ఇప్పటికీ సొంత ఇల్లు కూడా లేదని అన్నారు కర్పూరి ఠాగూర్ సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి గత సంవత్సరం జనవరి 23న ఆయనకు ప్రతిష్టాకరమైన భారతరత్న పురస్కారాన్ని అందజేసిందని అన్నారు ఈ కార్యక్రమంలో భీమసేన నాయకులు పాండ్రంగి వెంకటరమణ రెల్లి కులాల సంఘం నాయకులు చెన్నా బంగారురాజు డిహెచ్పిఎస్ నాయకులు రేగేటి సంతోష్ దళిత నాయకులు గరుగుబిల్లి వినయ్ కుమార్ పెంట సంతోష్ కుమార్ ఎస్కె భాష నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు పి సిమ్మయ్య బంగారయ్య మోగండి శీను తాతపూడి బాబీ మొదలగు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారమే రీ సర్వే లక్ష్యం : తహశీల్దార్ రాజారావు

విశాలాంధ్ర - చీపురుపల్లి : గ్రామాలలో పేరుకుపోయిన భూ సమస్యలను పరిష్క రించడమే రీ సర్వే ప్రధాన లక్ష్యమని చీపురుపల్లి తాసిల్దార్ ఎం.రాజారావు అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చీపురుపల్లి మండలం విజయరాంపురం రెవెన్యూ పరిధిలో శనివారం నుండి రీసర్వే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన విలేకరులకు తెలిపారు. గ్రామాలలో రైతులకు సంబంధించిన భూ సమస్యలను రీసర్వే ద్వారా పరిష్కారం చేయుటకు సిబ్బంది పూర్తిస్థాయిలో పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. గ్రామంలో 362 ఎకరాల జిరాయితీ భూములు, 71.28 ఎకరాల ప్రభుత్వ భూములకు సంబంధించి రి సర్వే ను జరపనున్నామని ఈ సందర్భంగా ఆయన వివరించారు. సర్వే జరపడానికి ముందుగా సంబంధిత రైతులకు సమాచారం అందజేసి వారి సమక్షంలోనే సర్వేలను జరిపి పూర్తిస్థాయి హక్కుదారులుగా రైతులను గుర్తిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రత్యేకించి విలేజ్ బౌండరీలు ఎంజాయ్మెంట్లు ముటేషన్కు సంబంధించి పరిశీలన జరుపుతామన్నారు. సర్వే జరిపే ముందు మూడుసార్లు రైతులకు సమాచారం అందజేసిన తర్వాత రైతులు హాజరుకానిపక్షంలో సర్వే నంబర్లకు సంబంధించి వాయిదా వేస్తామని ఆయన తెలిపారు. సమాచారం తెలుసుకున్న రైతులు సకాలంలో స్పందించి వారి భూ సమస్యలను పరిష్కరించుకొనుట కొరకు సర్వేకు హాజరుకావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. రెవెన్యూ గ్రామానికి సంబంధించి రెండు బ్లాక్లుగా విభజించి రెండు టీములు సర్వే జరుపుతాయని ఈ సందర్భంగా ఆయన వివరించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామ్కుమార్ మండల సర్వేయర్ శ్రీనివాసరావు నేతృత్వంలో రెవెన్యూ సిబ్బంది రెండు టీములుగా సర్వేను నిర్వహిస్తారన్నారు. విజయరాంపురం రెవెన్యూ పరిధిని మొదటిగా పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి సర్వే నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తాసిల్దార్ వివరించారు.

అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, వ్యాపార సంస్థలపై తనిఖీలు

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ యం. దామోదర నాయుడు శుక్రవారం విజయనగరం పట్టణంలో వివిధ ప్రాంతాల్లో పలు రకాల వ్యాపార సంస్థలపై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు, ఈ తనిఖీల్లో తూనిక యంత్రమునకు సీళ్లు లేకపోవుట, అదేవిధంగా దుకాణాల్లో ప్యాకింగ్ చేయబడి విక్రయానికి సిద్ధంగా ఉంచిన ప్యాకేజీలపై తయారీ కంపెనీ చిరునామా, తేదీ, గరిష్ట అమ్మకపు ధర మరియు ఇతర వివరాలు ఉన్నవో, లేవో పరిశీలించి మొత్తం 8 మందిపై కేసులు నమోదు చేశారు. ఆ తరువాయి వి.టి అగ్రహారం నందు గల 4 అంగన్వాడీ సెంటర్లు మరియు నగర పాలక సంస్థ పాఠశాలలో పిల్లలకు ఇచ్చే కోడి గుడ్లు, బాలామృతం, వేరుశెనగ చిక్కీ, పాల ప్యాకెట్లు, ఆయిల్ ప్యాకెజీలు తూకములు వేసి బరువు సక్రమంగా ఉన్నట్లు మరియు ప్యాకేజీ లపై అన్ని వివరములు ఉన్నట్లు తెలిపారు. అదే విధంగా వ్యాపారస్థులు ఎవరైనా వినియోగదారులను ఉద్దేశపూర్వకంగా మోసగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వినియోగదారులు ఎవరైనా తూకంలో గానీ, కొలతలో గానీ లేదా ప్యాకెజీలపై ముద్రించిన ధర కంటే అధికంగా విక్రయించినట్టు గుర్తిస్తే తమ శాఖకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ తనిఖీల్లో టెక్నికల్ అసిస్టెంట్ సత్యనారాయణ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలలో ఘనంగా బాలికా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - గంట్యాడ : మండలంలో కొటారుపల్లి కూడలిలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో ప్రిన్సిపాల్ అల్లు జ్యోతి ఆధ్వర్యంలో బాలిక దినోత్సవ వేడుక జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లింగ వివక్షత లేకున్నా ప్రతి ఒక్క బాలిక చదువులో ముందుండాలని శ్రద్ధ శక్తులతో చదువుకోవాలని మరియు ఆరోగ్యకరమైన ఆహారాన్ని మంచి అలవాటును పెంపొందించుకోవాలని అన్నారు. పై కార్యక్రమము సూపర్వైజర్ ఎం శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించడం అయినది. ఇటీవల బెజ్జి పురంలో జరిగిన వక్తృత్వ పోటీలలో గెలిచిన విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందిస్తూ బహుమతులు కూడా అందజేశారు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక విహెచ్చికి చెందిన ఎర్రన్న ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఐసిడిఎస్ సిబ్బంది కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

విశాలాంధ్ర - గజపతినగరం : ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 10 లక్షల రూపాయలు చెక్కును రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బొండపల్లి మండలం దేవుపల్లి గ్రామానికి చెందిన వడాల అప్పలనాయుడుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చెత్త చంద్రశేఖర్ సీనియర్ నాయకులు కొండపల్లి కొండల రావు జనసేన పీఏసీ సభ్యురాలు మాజీ మంత్రి పడాల అరుణ గజపతినగరం జనసేన పార్టీ మండల అధ్యక్షులు మునకాల జగన్నాధ రావు (జగన్) పాల్గొన్నారు.

CHANGE OF NAME

I MAHANTHI SREEDHAR (NEW NAME), S/o MAHANTHI CHINA LAKSHMI NAIDU previously called SREEDHAR MAHANTI (OLD NAME), Resident of L.I.G-107, Vuda Colony, Baba metta, Vizianagaram, Andhra Pradesh-535002, Now Changed my name from SREEDHAR MAHANTI (OLD NAME) to MAHANTHI SREEDHAR (NEW NAME). Hence forth I will be called as MAHANTHI SREEDHAR (NEW NAME) for all purpose.

శాంతి నివాస్‌లో స్నాక్ ఐటమ్స్ పంపిణీ

విశాలాంధ్ర - బొండపల్లి : మండలం లోని గొట్లాం గ్రామం వద్ద ఉన్న శాంతి నివాస్ అనాధాశ్రమంలో సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్నాక్స్ ను పంపిణీ చేశారు. ఫౌండేషన్ సభ్యులు గేదెల భాస్కరరావు ప్రథమ వర్థంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సంద ర్భంగా ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు సాయికుమార్ సాయి రేవంతులు మాట్లాడుతూ సభ్యుడు మిత్రుడు సూర్య భాస్కర్ ఫౌండేషన్కు చేసిన సేవలు మరువలేమని కొనియాడారు. సేవా కార్యక్రమాలు అనగానే ముందు వరుసలో ఉండే వాడు అని ఆయన లేకపోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు బి రమ్య సభ్యులు మూర్తి పాల్గొన్నారు.

పాడి పంటల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి : మాజీ రెస్కో చైర్మన్ దన్నాన రామచంద్రుడు

విశాలాంధ్ర - చీపురుపల్లి : రాష్ట్రంలో పాడి పరిశ్రమల అభివృద్ధి కొరకు కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి జరుపుతుందని చీపురుపల్లి ఆర్ఇసిఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు అన్నారు. శుక్రవారం నాడు చీపురుపల్లి మండలం పత్తికాయ వలస గ్రామంలో నిర్వహించిన పశువైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాడి అభివృద్ధి కొరకు ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తూ రైతు సంక్షేమం కోసం కృషి జరుపుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది రూపాయల వ్యయంతో పాడి రైతులకు అవసరమైన గోశాలలు మంజూరు చేసి వాటి ద్వారా వేలాదిమంది నిరుపేద రైతులకు జీవనోపాధి అవకాశాలను కల్పించారన్నారు. గోసాలలను మంజూరు చేయడం ద్వారా గ్రామాల వారీగా పశువుల పాడి అభివృద్ధి తో పాటు చిన్న చిన్న రైతుల ఆర్థిక సమస్యలు కూడా పరిష్కారం కానున్నాయి అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు రాష్ట్రంలో రైతు సంక్షేమం కొరకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి జరుగుతుందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాల ద్వారా గ్రామంలో ఉన్న మూగజీవాలకు అవసరమైన వైద్య చికిత్సలను ఉచితంగా అందజేస్తూ పాడి రైతులకు బాసటగా ప్రభుత్వం నిలుస్తుంది అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక రైతు సద్వినియోగం చేసుకొని వారి యొక్క పాడి పరిశ్రమలతో పాటు మేకలను గొర్రెలను కూడా అభివృద్ధి చేసుకొని ఆర్థికంగా బలపడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య శాఖ సహాయ సంచారకురాలు డాక్టర్ ఆర్ శారద మాట్లాడుతూ ఏపిడి ఎల్‌డిఏ వారి సహకారంతో గ్రామంలో గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించి 124 పశువులకు వైద్య సహాయం అందజేశామన్నారు. అదేవిధంగా మేలు జాతి ఆడదోడల ప్రదర్శన కూడా నిర్వహించడం జరిగిందన్నారు 64 పశువులకు గర్భకోస వ్యాధులు చికిత్సలు నిర్వహించడంతోపాటు 60 మేలు జాతి ఆడదూడ ఆవులను ప్రదర్శించడం జరిగిందన్నారు. మేలు జాతి పశువుల పెంపకానికి సంబంధించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను ఎంపిక చేసి రైతులకు అందజేశామన్నారు. అదేవిధంగా 710 గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులను కూడా పంపిణీ చేశామని ఈ సందర్భంగా ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి పశు వైద్య శాల సిబ్బంది పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో నేర నియంత్రణకు డ్రోన్ వినియోగం క్రియాశీలకం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : క్షేత్ర స్థాయిలో నేరాలను నియంత్రించుటకు డ్రోన్ వినియోగం క్రియాశీలకంగా మారనున్నదని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జనవరి 24న తెలిపారు. డ్రోన్ వినియోగించడంలో 30మంది పోలీసు కానిస్టేబుళ్ళకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - క్షేత్ర స్థాయిలో నేరాల నియంత్రణకు డ్రోన్స్ వినియోగం క్రియాశీలకంగా మారనున్నందున డ్రోన్స్ ఆపరేటర్లుగా పోలీసు కానిస్టేబుళ్ళకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. త్వరలో ప్రతీ పోలీసు స్టేషనుకు ఒక డ్రోన్ ను ఇవ్వనున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు.పోలీసు స్టేషను పరిధిలో డ్రోన్‌ను వినియోగించేందుకు, డ్రోన్ ఆపరేటింగు విధానం పట్ల అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఇందులో భాగంగా ప్రతీ పోలీసు స్టేషను నుండి టెక్నాలజీ వినియోగం పట్ల అవగాహన కలిగిన పోలీసు కానిస్టేబుళ్ళను ఎంపిక చేసి, నిపుణుల పర్యవేక్షణలో వారికి డ్రోన్ ఆపరేటర్లుగా శిక్షణ ఇస్తున్నా మన్నారు. క్షేత్ర స్థాయిలో ఓపెన్ డ్రింకింగు, గంజాయి, పేకాట, కోడి పందాల నియంత్రణకు, క్రౌడ్, ట్రాఫిక్ మేనేజ్మెంట్ చేసేందుకు, పండగలు, ముఖ్య నాయకుల భద్రత, ముఖ్యమైన బందోబస్తుల్లో డ్రోన్స్ ను జిల్లాలో విని యోగిస్తామన్నారు. అందుబాటులో ఉన్న సాంకేతికతను అందిపుచ్చుకొని, నేర నియంత్రణలో డ్రోన్స్ వినియోగిస్తామన్నారు. ఒక డ్రోన్ సుమారు 20మంది పోలీసులు చేసే పనిని చేస్తుందన్నారు. ఒక ప్రాంతంలో ఉండి నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు ప్రాంతాలకు లేదా మూడు కిలో మీటర్ల పరిధి వరకు డ్రోన్స్ను పంపి, ఆయాప్రాంతాలపై డ్రోన్స్ నిఘా ఏర్పాటు చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. డ్రోన్స్ ఆపరేటింగు విధానంపై అవగాహన కలిగి న నిపుణుల పర్యవేక్షణలో 30మంది పోలీసు కానిస్టేబుళ్ళకు డ్రోన్స్ వినియోగించి, ఒక ప్రాంతంపై ఎలా నిఘా ఏర్పాటు చేయాలి, వీడియోలు, ఫోటోలు ఏవిధంగా తీయాలన్న విషయాలపై శిక్షణ ఇచ్చామన్నారు. శిక్షణ పొందిన కానిస్టేబుళ్ళ సేవలను పోలీసు స్టేషను పరిధిలో డ్రోన్స్ ఆపరేటర్లుగా వినియోగించి, నేరాల నియంత్రణకు కృషి చేస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, రిజర్వు ఇన్స్పెక్టర్లు ఎన్. గోపాలనాయుడు, శ్రీనివాసరావు, ఆర్ఎస్ఐ ప్రసాదరావు, డ్రోన్స్ నిపుణులు నరేష్, వెంకటేష్ మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మంత్రి కొండపల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన మక్కా సాయిబాబునాయుడు

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతినగరం తెలుగుదేశం పార్టీ మంత్రి కార్యాల యంలో మంత్రి కొండపల్లి శ్రీనివాసు ను శుక్రవారం రాష్ట్ర వర్కింగ్ తూర్పు కాపు సంఘ ప్రెసిడెంట్ మక్కా సాయిబాబు నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు దుష్టలువులతో సత్కరించి తూర్పు కాపు సంఘ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు పెద్దలు ఇజ్జురోతు శ్రీనివాసరావు గద్ద గోపి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ నియోజవర్గ సహాయ ఎన్నికల అధికారిగా రాజాం తహశీల్దార్ ఎంపిక

విశాలాంధ్ర - రాజాం : రాజాం నియోజకవర్గ ఉత్తమ ఎన్నికల సహాయ అధికారిగా రాజాం తాసిల్దార్ ఎస్.కృష్ణం రాజు ఎంపికయ్యారు. బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ క్రింద ఈ పురస్కారం వరించింది. ఉత్తమ ఏఆర్‌ఓగా రాజాం తాహసీల్దార్ ఎస్.కృష్ణంరాజు, ఈ పురస్కారాలకు ఎంపి కయ్యారు. ఆయన ను శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవ కార్య క్రమంలో పురస్కారాల ప్రదానం జరుగు తుంది. ఎంపిక పట్ల స్థానిక తాసిల్దార్ కార్యా లయం సిబ్బంది ఆయనను ప్రత్యేకించి అభినందించారు.

కాలం రాజుపేటలో కత్తెర పురుగు నివారణకు చర్యలు

విశాలాంధ్ర - గజపతినగరం : మండలం లోని కాలం రాజుపేట గ్రామంలో శుక్రవారం మొక్క జొన్నలో కత్తెర పురుగు నివారణకు ఆర్బికే వద్ద సామూ హికంగా అజ్ఞాస్త్రం తయారు చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ గేదెలేశ్వరరావు విలేకరులకు శు క్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ మస్తాన్ ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది అయినటు వంటి బొడ్డు సూర్యారావు ఐసిఆర్‌పిలు కే సాయి సుధా జి.సత్తిరాజు బి.ఈశ్వరరావు ఎం త్రినాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం : ఎంపీ శ్రీభరత్

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని కరకవలస పంచాయతీ శివారు గిరి శిఖర గ్రామమైన మారిక గ్రామానికి రోడ్డు నిర్మా ణానికి విశాఖ ఎంపీ మూత్కు మిల్లి శ్రీ భరత్, శృంగవరపు కోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారితో కలసి శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొనెదల పవన్ కళ్యాణ్లు రాష్ట్రాన్ని అభివృద్ధిశగా నడి పిస్తున్నారని ఇది రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని అన్నారు.ఎన్నో ఏళ్ల కలగా మిగిలిన మారిక గిరిజనులకు రహదారి నిర్మాణానికి మోక్షం కలిగిందన్నారు.అలాగే గిరిజనులకు మౌలిక వసతుల కల్పనతో పాటు అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రభుత్వం ముందుంటుందని దీనిని గిరిజనలు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. ఆర్ అంబేడ్కర్, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్, ప్రధాన కార్యదర్శి గోంప కృష్ణ, ఎంపీపీ దొగ్గ సచ్చివంతుడు, జెడ్పిటిసి సేనాపతి అప్పారావు,టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గోంప వెంకటరావు, టిడిపి ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు సుంకరి అప్పారావు, జొన్న పల్లి సత్యనారాయణ, బిజెపి నియోజకవర్గ నాయకులు, కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలతో పాటు తహశీల్దార్ జె.రాములమ్మ ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ, పిఐయు అధికారులు, రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్, తదితరులు పాల్గొన్నారు.

సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఎంఎస్ఎన్ ల్యాబ్ పూల్ క్యాంపస్ డ్రైవ్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఎం ఎస్ ఎన్ ల్యాబ్ వారిచే శుక్రవారం పూల్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించబడినది. బిఎస్సి కెమిస్ట్రీ విద్యార్థులు హాజరు అయ్యారు. వీరికి రిటన్ టెస్ట్, టెక్నికల్ రౌండ్ మరియు ఇంటర్వ్యూ నిర్వహించి 13మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు. వీరికి 2.10లక్ష ల ప్యాకేజీ తో అప్రెంటిస్ ట్రైనీ పొజిషన్ తో అవకాశాలు అందజేశారు. ఈ ఎంపిక ప్రక్రియను ఎం ఎస్ ఎన్ మానవ వనరుల శాఖ అధిపతి జి. సీతారాం కె.లలిత నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి అని దానికి వారు ఎల్లప్పుడూ తయారు అయ్యి ఉండాలని విద్యార్థులకు తెలియజేసారు. ఎం ఎస్ ఎన్ ల్యాబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. సత్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సాయి దేవ మణి మాట్లాడుతూ విద్యార్థులకు మరిన్ని అవకాసాలను కల్పిస్తామని విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకొని సిద్ధంగా వుండాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ సి సి ఆఫీసర్ కెప్టెన్ ఎం సత్య వేణి, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ సూరపు నాయుడు మరియు ట్రెనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ లెఫ్టినెంట్ ఎం. ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.

ప్రతి ఆడపిల్ల సమాజానికి రోల్ మోడల్‌గా నిలవాలి : ఎంఈఓ సత్యవతి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక కేజీబీవీ స్కూల్లో జాతీయ బాలిక దినోత్సవం సంద ర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ ఆదేశం ప్రకారం విజయ నగరం ప్రాజెక్ట్ సూపర్వైజర్లు, కార్యక్రమాన్ని నిర్వ హించడం జరిగింది. కార్యక్రమంలో బాలికల నుద్దేశించి ఎంఈఓ సత్యవతి మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాలలో ప్రతిభ చూపాలని తెలివితేటలు, సమయస్ఫూర్తి క్రమశిక్షణ అలవర్చుకొని సమాజానికి రోల్ మోడల్‌గా నిలవాలని తెలియజేశారు. కస్తూరిభా గాంధీ బాలిక విద్యాలయం ప్రిన్సిపాల్ సుజాత మాట్లాడుతూ ఆడపిల్లలు చక్కగా విద్య అభ్యసించి మంచి ప్రతిభతో బావి భారత పౌరులుగా ఉండాలన్నారు.టోల్ ఫ్రీ నెంబర్లు గూర్చి, సెల్ఫ్ డిఫెన్స్ గురించి విద్యార్థులకు తెలిపారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులు లిఖిత ,గీతిక, జహీరాబాద్లకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు యూత్ క్లబ్ ఎన్జీవో బెజ్జిపురం జిల్లా కోఆర్డినేటర్ ఝాన్సీ మాట్లాడుతూ బాల్యవివాహాలు అరికట్టడంలో అందరూ బాధ్యత వహించాలన్నారు. టోల్ ఫ్రీ నెంబర్లు 1098 గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్, ఎర్రయ్యమ్మ , అనురాధ, మేరీ, వనిత, అరుణ, రమణమ్మ కేజీబీవీ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికలు సమాజం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

కెజిబివి విద్యార్థినిలకు సీడీపీఓ ఉమా సూచన

విశాలాంధ్ర - జామి : ప్రస్తుతం సమాజంలో అనేక దుర్ఘటనలు జరుగుతున్నాయని, ఈనేపథ్యంలో బాలికలు సమాజం పట్ల నిత్యం అప్రమత్తంగా ఉండడమే కాకుండా పూర్తి అవగాహన కలిగి వుండాలని ఎస్‌కోట క్లస్టర్ సిడిపిఓ ఎం. ఉమా సూచిం చారు. జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని కుమరాంలోని కెజిబివి పాఠశాలలో సూపర్‌వైజర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించారు. భవిష్యత్ మంచిగా , సాధికారిత దిశగా ఉండాలని, ప్రతీఈ ఒక్కరు తమ వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే బాల్యవివాహాలు మంచివి కావని, దీని వలన వచ్చే నష్టాలను బాలికలకు వివరించారు. విద్యా, ఆరోగ్యం అనేది ప్రధానమన్నారు. తమ స్వీయ రక్షణ చాలా అవసరమన్నారు. రక్తహీనత, న్యూటిషన్ అంశాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అలమండ పిహెచ్‌సి వైద్యాధికారిణి డా. సౌమ్య పాల్గొని విద్యార్థులకు ఆరోగ్య రక్షణపై పలు విషయాలను భోదించారు. అనంతరం విద్యార్థినిలకు బాల్యవివాహాలు, సాధికారిత అంశాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేసారు. అలాగే వారిచే ప్రతిజ్ఞ చేయించి, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెజిబివి సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు స్నేహపూర్వక విద్యాభ్యాసం చేయాలి

మండల విద్యాశాఖ అధికారులు ఎన్.నాగభూషణం, బాల భాస్కరరావు

విశాలాంధ్ర - వేపాడ : మండల కేంద్రంలోని విద్య వనరుల కేంద్రంలో ప్రధానో పాధ్యాయుల సమావేశం మండల విద్యాశాఖ అధికారులు ఎన్.నాగభూషణం, బాల భాస్కర రావు సారథ్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విద్యార్థులకు స్నేహపూర్వక వాతా వరణంలో విద్యభ్యాసం అందించాలన్నారు. పాఠశాల నిర్వహణకు సంబంధించినటు వంటి అన్ని రికార్డ్స్ సక్రమంగా నిర్వహించాలని అలాగే ప్రతి పాఠశాలకు కిచెన్ గార్డన్ తప్పనిసరిగా ఉండాలని తెలియజేశారు. అలాగే కిచెన్ గార్డెన్‌లో పండిన ఆకు కూరలు కాయగూరలు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం పథకంలోవినియోగించాలన్నారు. అలాగే ఏడబ్ల్యుపి ప్లాన్ గురించి జీవో నెంబర్ 117 ఉపసంహరణ గురించి ఉపాధ్యాయులకు మండలంలోని క్లస్టర్ విద్య, విధానంగురించి తెలియజేశారు.ఈ సమావేశంలో మండలంలోని అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు, ఎంఆర్‌సి సిబ్బంది, ఐఆర్టీలు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పెన్షన్ వెరిఫికేషన్ ప్రక్రియ పర్యవేక్షిస్తున్న అధికారులు

విశాలాంధ్ర - రాజాం : రాజాం ఏరియా ఆసుపత్రిలో దివ్యాంగుల ఫించన్ పొందుతున్న లబ్ధిదారుల అర్హత రివెరిఫికేషన్ ప్రక్రియ లో భాగంగా రెండవ రోజు రాజాం మండలం బొద్దాం, దోసరి రామి నాయుడు వలస, తెర్లాం మండలం, ఆమిటి, గంగన్న పాడు, కొరటాం, కునాయవలస తదితర గ్రామాల నుండి 101 మంది హాజరై ఆర్థో, కంటి చూపు పరీక్షలు నిర్వహించుకున్నారు. వారికి ఆర్థో, కంటి చూపు వారికి వేర్వేరుగా కౌంటర్‌లు ఏర్పాటు చేసి రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుంది. గతం లో ఇచ్చిన సదరం సర్టిఫికెట్ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తీసుకొని రావాలని, అందరు ఒకేసారి కాకుండా 10 మంది ఒక బ్యాచ్ చొప్పున డాక్టర్ లు ఉన్న గదులకు పంపించి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలు ఆర్థో కు సంబంధించి డాక్టర్ నేతాజీ రిమ్స్ శ్రీకాకుళం వారు, కంటి చూపుకు సంబంధించి డాక్టర్ ఎస్.తిరుపతిరావు, చీపురుపల్లి, డాక్టర్ ఎస్. శ్రీకాంత్, టెక్కలి వారు నిర్వహిస్తున్నారు. ఇక్కడకు వచ్చిన దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు రాకుండా వెలుగు ఏరియా కోఆర్డినేటర్ ఏ.చిరంజీవి, ఎంపీడీఓ వావిలపల్లి శ్రీనువాసరావు ఎపటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఎటువంటి అసౌకర్యం కలవకుండా తగు చర్యలు తీసుకుంటున్నారు.

పాఠశాలల సందర్శనలో ఎంఈఓలు

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని జాకెరు, కరకవలస, నీలకంఠ రాజపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాశాఖాధికారులు పి.బాలభాస్కరరావు, ఎన్. నాగభూషణంలు శుక్రవారం సందర్శించారు.పాటశాల ప్రార్థన, పాటశాల పరిసరాలు, తరగతి గదులు, టాయిలెట్స్, వంటగది, పరిశీలించారు. అంతరం విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్ చదివించడం, రాయించడం చతుర్విధ ప్రక్రియలు చేయించడం, విద్యార్థుల వర్క్ బుక్స్ మొదలగునవి పరిశీలించిన సంతృప్తి వ్యక్తం చేశారు.

తహశీల్దారు పనితీరుపై అసహనం వ్యక్తం చేసిన మంత్రి

విశాలాంధ్ర - దత్తిరాజేరు : తాసిల్దార్ పనితీరుపై సూక్ష్మ చిన్న పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అసహనం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యా లయంలో ఎంపీడీవో వైవి.రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి అధికారుల తో సమీక్ష సమావేశంలో తహసీల్దారిపై అసహనం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం లో జరిగిన రెవిన్యూ సధస్సు, భూ సర్వే పై ఆశహనం వ్యక్తం చేసారు. ఇప్పు టికైనా రెవెన్యూ అధికారులు సక్రమంగా పనులు చేయాలని అన్నారు. మిగిలిన శాఖలను కూడా సమీక్ష నిర్వహించారు. ఎప్పటికప్పుడు పనులు త్వరగా పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బం దులు లేకుండా సమస్యలు పరిష్కారం చూ పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

11 పాఠశాలలకు నిధులు మంజూరు

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో 11 స్కూళ్లకు రెండు కోట్ల 16 లక్షల 19 వేల 5 వందల రూపాయలు మంజూరు అయ్యాయని ఎంపీడీవో రేగి. రాంబాబు తెలిపారు అందులో నందబలగా, నందిగాం, లోచర్ల జిల్లా పరిషత్ హై స్కూల్ లకు, ఆమిటి, కాలమరాజుపేట, కాగాం, డి. గద్దబవలస ఎంపీయుపి స్కూల్ కు, తెర్లాం(హెచ్), రామన్న అగ్రహారం, ఎమ్మార్ అగ్రహారం ఎంపీపీ పాఠశాలకు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. ఈయనతో మండల విద్యాశాఖ అధికారి జె త్రినాధరావు పాల్గొన్నారు.

కమ్మేసిన పొగమంచు మామిడి రైతుల్లో ఆందోళన

విశాలాంధ్ర - రాజాం : రాజాం మండలం, పట్టణ పరిసర ప్రాంతాలలో దట్టమైన పొగ మంచు దుప్పటిలా కమ్మేసింది. పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో దట్టమైన పొగ మంచు అలుముకుంది. పొగమంచు కారణంగా ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక హెడ్ లైట్లు వేసుకుని రాకపోకలు సాగిస్తున్నారు. వృద్ధులు, చిన్న పిల్లలతోపాటు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు జాగ్రత్తలు తీసుకోవాలని, చలిలో ప్రయాణాలకు దూరంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా మామిడి చెట్లకు పూస్తున్న పూతకు (పువ్వు) ఈ పొగమంచు ప్రభావంతో పూత మాడిపోయే ప్రమాదం ఉంటుందని ఆ కారణంగా మామిడి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని మామిడి రైతులు భయాందోళనకు చెందుతున్నారు.

ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

విశాలాంధ్ర - భోగాపురం : జాతీయ బాలిక దినోత్సవంను స్థానిక కస్తూరిబా విద్యాలయం లో ఘనంగా నిర్వహించారు. బాలిక దినోత్సవంను పురస్కరించుకొని విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించి ర్యాలీలు నిర్వహించారు. బాలికల ఆరోగ్యం, విద్య, ఉన్నతి మొదలగు విషయాలపై బాలికలకు అవగాహన కల్పించారు. దేశవ్యాప్తంగా బాలికలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించి, తగిన అవకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం జనవరి 24న కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ చొరవతో జాతీయ బాలికా దినోత్సవాన్ని పాటిస్తూ వస్తున్నారు. బాలికల హక్కులపై అవగాహన కల్పించడం, బాలికా విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారాలకు ప్రాముఖ్యం ఇవ్వడం కూడా బాలికా దినోత్సవం లక్ష్యాలు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కస్తూరిబా విద్యాలయం ప్రిన్సిపల్ డి అరుణ, ఎంఈఓ రమణమూర్తి, మహిళా ఎస్సై సూర్యకుమారి, ఏసీడీపీఓ ఎం. సత్యవతి, సూపర్వైజర్లు, శాంతి లత, నాగమణి, మెడికల్ ఆఫీసర్ స్రవంతి, ఎమ్మెల్ హెచ్ పీ లు ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు

విశాఖ ఎంపీ దృష్టికి సమస్యల వెల్లువ

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని పలు గ్రామాల సమస్యలను విశాఖ ఎంపీ మోత్కుమల్లి శ్రీ భరత్ దృష్టికి మండల వాసులు తీసుకెళ్లారు. మండలంలోని కరకవలస పంచాయతీ శివారు మారిక గిరిజన గ్రామానికి రోడ్డు శంకుస్థాపన నిమిత్తం విచ్చేసిన విశాఖ ఎంపి శ్రీ భరత్ కార్యక్రమం వచ్చిన మండల వాసులతో మమేకమై ఏమైనా సమస్యలు ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలని తెలపగా, దబ్బిరాజుపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఏడువాక అప్పలనాయుడు గ్రామంలో మంచినీటి సమస్య ఉందని రక్షిత మంచినీటి పథకం మంజూరు గ్రామంలో త్రాగునీటి సమస్య తీర్చాలని ఎంపీని కోరారు.కరకవలస గ్రామంలో రైతుల పొలాల నుండి వ్యవసాయ పంటలో తెచ్చుకున్నందుకు గ్రావెల్ రోడ్డు రహదారి సౌకర్యం కల్పించాలని యర్రాప్రగడ సూర్యం విన్నవించారు.అలాగే గిరిశిఖర గ్రామమైన మారిక గిరిజన గ్రామంలో గిరిజన భూములు చేతులు మారాయని మా భూములను వేరే వ్యక్తులుతో కలసి రియల్ వ్యాపారులు అన్యాయంగా రిజిస్ట్రేషన్ చేయించుకొని అమ్మకాలు జరుపుతున్నారన్నారు.ఈ విషయంపై గతంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని,అలాగే రెవిన్యూ కార్యాలయంలో గతంలో ఉన్న తహసిల్దార్ ల తప్పిదాల వల్లే మా భూములు అమ్ముడుపోయాయన్నారు.ఈ విషయాలపై స్పందించిన విశాఖ ఎంపీ మోత్కుమల్లి శ్రీ భరత్ సమస్యలను రాతపూర్వకంగా తన కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు అందిస్తే సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తానని, అలాగే దబ్బిరాజుపేట మంచినీటి సమస్యపై ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారితో చర్చించి నిధులు మంజూరు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, జనసేన నియోజకవర్గం నాయకులు ఒబ్బిన సత్యనారాయణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోంప కృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు, ప్రధాన కార్యదర్శి కొట్యడ రమణమూర్తి, జనసేన మండలపార్టీ అధ్యక్షుడు సుంకర అప్పారావు, గ్రామ సర్పంచ్ పాతబోయిన పెంటమ్మ కూటమి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పినతాడివాడలో పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర - డెంకాడ : పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పినతాడివాడ గ్రామం లో పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది, ఇందులో భాగంగా 55 మంది రైతులకు చెందిన 128 పశువులకు వివిధ వైద్య సేవలు అందించి మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ లెంక లక్ష్మణ రావు ఎంపిటిసి విజినిగిరి అచ్చంనాయుడు పల్లె భాస్కర రావు గ్రామ పంచాయతీ సెక్రటరీ వెంకటరావు మరియు గ్రామ పాడి రైతులు హాజరైనారు.

పలు గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు

విశాలాంధ్ర - తెర్లాం : తెర్లాం మండలం లో కూనాయవలస, ఎంఆర్ అగ్రహారం గ్రామాలలో డాక్టర్ జె.నరేంద్ర కుమార్, డాక్టర్ ఈ.అరుణ ఆధ్వ ర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 362 సాధారణ చికి త్సలు మరియు 54 పశువులకు గర్భకోశవ్యాధి చికి త్సలు 12 పశువులకు కృత్రిమ గర్భధారణ, 61 పశు వులకు చూడి తనిఖీలు పెద్ద పశువులకు మరియు దూ డలకు గొర్రెలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. కోళ్లకు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా 168 మంది పాడి రైతులకు లబ్ది చేకూరినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు లొట్టి వెంకటరావు, బోడెల విజయ్ బాబు, ఎక్స్ ఎంపిపి బోడెల సింహాచలం, నాయకులు, గ్రామ పెద్దల సిబ్బంది పాల్గొన్నారు.

పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండలంలో స్థానిక కస్తూర్బా పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బాలమిత్ర ఫౌండేషన్ హైదరాబాద్ వారు ఉచితంగా స్టడీ మెటీ రియల్ అందజేశారు. ఈ స్టడీ మెటీరియల్‌ను ఫౌండేషన్ ప్రతినిధి శంకర్ చేతుల మీదగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గౌస్య బేగం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

సగటు వేతనం రూ.300 వచ్చేలా పనిచేయాలి

విశాలాంధ్ర - విజయనగరం : వచ్చే పనుల సీజనులో జిల్లాలో ఉపాధి పనుల్లో పాల్గొనే వేతనదారులకు సగటు వేతనం కనీసం రూ.300 వచ్చేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు కమిషనర్ ఎం.శివప్రసాద్ ఉపాధిహామీ క్షేత్ర సహాయకులకు చెప్పారు. వచ్చే ఏడాదిలో పనులు చేపట్టేందుకు అవసరమైన పనుల ప్రతిపాదనలతో షెల్ఫ్ సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామాల ఉపాధిహామీ క్షేత్ర సహాయకులకు ఒక రోజు పునశ్చరణ శిక్షణ కార్యక్రమం శుక్రవారం స్థానిక ఆనందగజపతి ఆడిటోరియంలో నిర్వహించారు. రానున్న సీజనులో ప్రతి గ్రామ పంచాయతీలో చేపల పెంపకం కోసం కనీసం ఒక పాండ్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం ఒక పశువుల షెడ్డు వుండాలని, జిల్లాలో 2000 ఫారం పాండ్లు తవ్వేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రానున్న సీజనులో జిల్లాలో వ్యవసాయ సంబంధ పనులనే అధికంగా చేపట్టాలని అదనపు కమిషనర్ చెప్పారు. ప్రకృతి వనరుల యాజమాన్యంలో క్షేత్ర సహాయకులు అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. జిల్లాలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉపాధి కల్పించడం ద్వారా జిల్లాకు ప్రయోజనం కలిగే విధంగా చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ఉపాధి పనుల్లో జిల్లా అగ్రస్థానంలో వుండేందుకు క్షేత్ర సహాయకులు కీలకపాత్ర వహించాలన్నారు. జాయింట్ కమిషనర్ జె.సునీత మాట్లాడుతూ పనులకు కొలతలు వేయడం, రిజిష్టర్లు నిర్వహించడం వంటి అంశాల్లో సహాయకులు ఖచ్చితంగా వుండాలన్నారు. క్షేత్ర సహాయకులంతా పనులు జరిగే ప్రదేశాల్లో వుంటూ పనులు ముమ్మరంగా జరిగేలా, వేతనదారులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చొరవ చూపాలన్నారు.పనుల నాణ్యతపై క్వాలిటీ కంట్రోల్ అధికారి శ్రీనివాస్ సూచనలు చేశారు.డ్వామా పి.డి. శారదాదేవి అధ్యక్షతన జరిగిన ఈ ఒక రోజు శిక్షణ కార్య క్రమంలో ఏపీడీలు మణికుమార్, ఆంజనేయులు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

వేతనాలు పెంచాలంటూ హమాలీల ఆందోళన

విశాలాంధ్ర - మాడుగుల : వేతనాలు పెంచాలంటూ హమాలీలు ఆందోళన చేస్తూ పని నిలిపి వేస్తూ ధర్నా చేశారు. మాడుగులకు చెందిన పౌరసరఫరాల గోదాముల్లో పనిచేస్తున్న హమాలీలు రెండేళ్లుగా కూలి రేట్లు పెరగలేదని కూలీ రేట్లు పెంచాలని జీవో ఉన్న రెండు సంవత్సరాలు గడిచి 8 నెలలు అయిందని జనవరి 21వ తేదీకి కూలి రేట్లు పెంచే విధంగా జీవో అమలు చేస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదని హమాలీలు అన్నారు. అందుకే శుక్రవారం గోదాముల్లో బస్తాలను దించకుండా పని నిలిపివేయడం జరిగిందని వారు తెలిపారు. వెంటనే కూలి రేట్లు పెంచే విధంగా జీవో ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

భవన నిర్మాణాల అనుమతులు ఇంటి వద్ద డిస్ప్లే బోర్లు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణ పరిధిలో భావన నిర్మాణంలో చేపట్టిన యజమానులు మున్సిపల్ అధికారులు ఇచ్చిన అనుమతి పత్రాలు డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి అధ్యక్షతన సంబంధిత సచివాలయాల ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీలు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మరియు లైసెన్స్ టెక్నికల్ ప్లానర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈ క్రింది అంశాలను తెలియజేశారు. ప్రస్తుతము భవన నిర్మాణములు చేయుచున్న ప్రతి యజమాని తన నిర్మించు బోవు భవనము ముందు ఈ కార్యాలయం నుండి జారీ చేయబడిన అనుమతులను సదరు స్థలం నందు డిస్ప్లే బోర్డులు ద్వారా ఏర్పాటు చేయవలెను. టౌన్ ప్లానింగ్ విభాగము మరియు సచివాలయముల నందు ప్రభుత్వం వారు సూచించిన విధముగా అడ్వర్టైజ్మెంట్ టాక్స్ రిజిస్టర్, ఇంక్రోస్మెంట్ ఫీజు రిజిస్టర్, అనాథరైజెడ్ కన్స్ట్రక్షన్ రిజిస్టర్, డైలాపుడెటెడ్ బిల్డింగ్ రిజిస్టర్స్, టూర్ డైరీ మరియు ఇతర ములు విధిగా నిర్వహించాలని ఆదే శించారు. ప్రతి సచివాలయ ప్లానింగ్ కార్యదర్శి వారి సచివాలయ పరిధిలో వారికి కేటాయించినటు వంటి క్లస్టర్‌లో గల ప్రతి బిల్డింగ్ యొక్క ప్రాపర్టీ టాక్స్, వాటర్ టాక్స్ లను ప్రతిరోజు విధిగా హాజరై వసూలు చేయాలని, అందులో భాగంగా అనుమతి లేకుండా నిర్మాణము చేపడుతున్న భవనములకు సంబంధిత నోటీసులు జారీ చేయాలని ఉన్నత అధికారుల వద్ద ఎప్పటి కప్పుడు ఉన్నతా ధికారులకు తెలియజేయాలని కోరారు.లైసెన్స్ టెక్నికల్ ప్లానర్ లు ఖాళీ స్థలము పన్ను లేకుండా నిర్మాణమునకు అను మతించబడదు. కావున నిర్మాణం అనుమతి పొందే ముందు తప్పనిసరిగా స్థలము యొక్క పన్నును పూర్తిగా చెల్లించ కుండ నిర్మాణము అనుమతులకు దరఖాస్తు చేసినచో చర్యలు తప్పవని హెచ్చ రించారు. దరఖాస్తు చేసుకున్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారుల మరియు లే అవుట్ ల అను మతునకు 31-3-2025 వరకు అవకాశం ఉందని దరఖాస్తు దార్లు చెల్లించవలసీనా మిగతా రుసుమును చెల్లించి తగిన సమయములో అనుమతులు పొందగలరు అని లైసెన్సుడ్ టెక్నికల్ ప్లానర్ తెలియజేశారు.

నేడే గవరపాలెం గౌరీ పరమేశ్వరుల మహోత్సవం

విశాలాంధ్ర - అనకాపల్లి : ఉత్తరాంధ్ర లో ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం ఈ నెల 25(శనివారం) ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ. "ప్రతి ఏడాది వలె ఈ ఏడాది కూడా అత్యంత ఘనంగా గౌరీ పరమేశ్వరుల మహోత్సవం జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని.. పండగరోజు అనగా శనివారం ఉదయం అమ్మవారిని భక్తులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతస్థాయి అధికారులు, పట్టణ ప్రజలు దర్శించుకుంటారని తెలియజేశారు. ఉదయం 12.45 నిముషములకు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ గారిచే రథయాత్ర ప్రారంభింపచేసి అమ్మవారిని పురవీధులలో వీధులలో ఊరెగించి ఆదివారం రాత్రి నిమజ్జనం చేస్తామన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు,పోలీస్, విద్యుత్, జీవీఎంసీ, ఫైర్, ఆరోగ్య అధికారుల, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సహకారంతో.. స్థానిక వ్యాపారులు, ప్రజాప్రముఖుల విరాళ ప్రోత్సాహం తో.. పలు వీధుల యువకుల సౌజన్యం తో.. ఈ ఏకరాత్రి ఉత్సవంలో సుమారు 36 స్టేజ్ ప్రోగ్రాములు, జానపద కళాకారుల నృత్య ప్రదర్శన లతో కూడిన నేలవేషాలు , కలకత్తా వారి ట్రిక్ లైటింగ్, వీధులలో ప్రత్యేక విద్యుత్ అలంకరణ,మందు గుండుసీతారామయ్యగారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో రింగ్ రోడ్డు సెంటర్ వద్ద బాణాసంచా విన్యాసాలు, పలు స్వచ్ఛంద సంఘాల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత ప్రసాదం పంపిణీ లాంటి అనేక కార్యక్రమాలు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసామని తెలియజేసారు. కావున భక్తులందరు అమ్మవారిని దర్శించుకొని, కుటుంబసమేతం గా ఉత్సవం తిలకించి క్షేమంగా తమ ఇళ్లకు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పలు గ్రామాల్లో ఉచిత పశు వైద్య శిబిరాలు

విశాలాంధ్ర- సబ్బవరం : మండలంలోని అమృతపురం, బంగారమ్మపాలెం గ్రామాల్లో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. అమృతపురం గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బైలపూడి గౌరీ రామారావు ప్రారంభించారు. బంగారమ్మపాలెం గ్రామం లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని సర్పంచ్ దాడి లావణ్య కన్నంనాయుడు, మాజీ ఎంపిటిసి దొడ్డి సూర్యప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు .ఈ పశు ఆరోగ్య శిబిరాల్లో 28 పశువులకి వైద్య పరీక్షలు, 43 పశువులకి గర్భకోశ చికిత్సలు ,25 పశువులకు చూడి తనిఖీలు, 105 దూడలకి నట్టల నివారణ మందులు వేసినట్లు అంతకాపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ జి అరుణ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆరిపాక పశు వైద్యాధికారి డా. ఎస్. స్వర్ణలత, గుల్లేపల్లి పశు వైద్యాధికారి డా. బి. సంధ్య, వెటర్నరీ అసిస్టెంట్ శివ, సంధ్య, పశు సంవర్ధక శాఖ సహాయకులు కె. వెంకటరావు, అప్పలరాజు, అరుణ, లక్షణరావు, తదితరులు, బంగారమ్మపాలెం పాల సొసైటీ ప్రెసిడెంట్ సూరిశెట్టి రామకృష్ణ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేను పరిశీలించిన ఏడి

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలోని కర్రివానిపాలెం రెవెన్యూ పరిధిలో జరుగుతున్న భూ రీ సర్వే ను జిల్లా సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ గోపాల్ తనిఖీ చేశారు శుక్రవారం రెవెన్యూ పరిధిలో జరుగుతున్న సర్వే పరిశీలించి రైతుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా సర్వే బృందాలకు పలు సూచనలు చేశారు. అనంతరం కర్రివానిపాలెం గ్రామ సచి వాలయంలో సర్వే సమీక్షించారు. ఈ కార్య క్రమంలో నర్సీపట్నం డివిజన్ సర్వేయర్ బంగారు దేవి, మండల సర్వేయర్ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల జోలికి వస్తే తాట తీస్తా

విశాలాంధ్ర - దత్తిరాజేరు : గజపతి నగరం నియోజకవర్గంలో అధికారం కోల్పోయినా వైసీపీ నేతలు తెగబడుతున్నారు. గూండా సంస్కృతితో టీడీపీ కార్యకర్తలపై దాడులకు దిగుతున్నారు. ప్రశాంతంగా ఉండే గజపతి నగరంలో కక్ష సాధింపు రాజకీయాలు చేస్తే తొక్కి నార తీస్తాం. దమ్ముంటే ప్రజల్లో నిలబడండి. మహిళలపై దాడులు చేసే నీచ సంస్కృతి వదిలి ప్రజల్లోకి రండి. చిన చామలాపల్లిలో ఇటీవల జరిగిన ఘర్షణలో గాయాల పాలైన కార్యకర్తలకు నేనున్నాను. ఏడుగురు టీడీపీ కార్యకర్తల కుటుంబాలు నా కుటుంబ సభ్యులు. వారి భవిష్యత్తుకు నేను అండగా నిలబడతాను. జరిగిన ఘటనపై పోలీసులు ఎవరికి భయపడకుండా దర్యాప్తు చేయాలని ఆదేశించడం జరిగింది.

రోడ్డు ప్రమాదంలో బ్రాందీ షాపు యజమాని మృతి

విశాలాంధ్ర - కే కోటపాడు : శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా వెనుక నుండి బొలెరో వాహనం ఢీకొని మృతి చెందిన సంఘటన ఇక్కడ జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు స్థానిక ఎస్సై ధనుంజయ్ విలేకరులకు తెలిపారు. గుండు పాలెం గ్రామానికి చెందిన బ్రాందీ షాప్ యజమాని మద్దాల శివప్రసాద్ 38 గురువారం రాత్రి చంద్రయ్యపేటలో తన ద్విచక్ర వాహనంపై చంద్రయ్య పేటలో ఒక శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా పెందుర్తి నుండి వస్తున్న బొలెరో వాహనం వెనుక నుంచి ఢీ కొట్టింది. రోడ్డుపై పడిపోయిన ప్రసాదును కే కోటపాడు 50 పడకల ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. బొలెరో వాహనంలో ఉన్న వ్యక్తులు పరారవగా వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని , మృతుడు సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కశింకోట : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 31వ తేదీ వరకు జరగనున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కన్నూరుపాలెం పశు వైద్యాధికారి డాక్టర్ దయానా అన్నారు. మండలంలోని అచ్చెర్ల గ్రామంలో శు క్రవారము పశు ఆరోగ్య శిబిరాన్ని నిమ్మదల సన్యాసి నాయుడు నైనంశెట్టి రమణారావు , దొడ్డి నాగేశ్వరావు , నైనాశెట్టి నాగేశ్వరావు ప్రారంభించారు. ఈ పశు ఆరోగ్య శిబిరంలో 25 పశు వులకు గర్భకోస చికిత్స, 30 పెద్ద పశువులకు 20 లేగదూడలు , 250 గొర్రెలు మేకలకు కు నట్టల నివారణ మందులు, 25 కోలకు పంపిణీ చేసినట్లు 40 పశుపోషకులు పాల్గొన్నట్లు పశు వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది రమేష్, ఈశ్వర్ రావు, పశువైద్య సిబ్బంది సన్యాసిరావు, కరుణశ్రీ పాల్గొన్నారు.

బాలికల సవాళ్లను వెలుగులోకి తీసుకు రావటానికే బాలికల దినోత్సవం

విశాలాంధ్ర - వంగర : జాతీయ బాలికల దినోత్సవాన్ని వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగానిర్వహించారు. శు క్రవారం నాడు హై స్కూల్లో హెచ్ ఎం ముద్దాడ రమణమ్మ ఆధ్వర్యంలో జరిగాయి.అనంతరం ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లను వెలుగులోకి తీసుకురావడానికి జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నిర్వహించు కుంటారన్నారు. ఆడపిల్ల ఇంట్లో పుడితే ఒకప్పుడు ఆనందించే వారు కాదు, మూతి ముడుచుకుని పక్కకి వెళ్లిపోయారు. చూసేందుకు కూడా ఇష్టపడని సమాజం ఉండేది. ఇప్పుడు కాలం మారుతూ వస్తోంది. ఆడపిల్లలు కూడా చదువులో, ఉద్యోగాల్లో రాణిస్తున్నారనివివరించారు. ఆడపిల్లలు కూడా మగవారితో సమానంగా పనిచేయగలు గుతున్నారన్నారు. వారికి కావాల్సిందల్లా కాసింత మద్దతని ఆ మద్దతును తొలిగా ఇవ్వాల్సింది తల్లిదండ్రులే నని సూచించారు.కొడుకుతో సమానంగా కూతురుని చదివించి ఉద్యోగానికి పంపించే తల్లిదండ్రులనే ఇప్పుడు ప్రతి ఆడపిల్ల కోరు కుంటుందన్నారు. కానీ ఇప్పటికీ ఆడపిల్లల్ని చదివిస్తున్నా ఉద్యోగానికి పంపకుండా పెళ్లి చేసే తల్లిదండ్రులు ఇంకా ఉన్నారనియామే అన్నారు. ఆడపిల్ల కేవలం పెళ్లి కోసమే పుట్టినట్ల భావించ కుండావారి కలలకు రెక్కలివ్వాలిగా పేర్కొన్నారు. ఆ పనిచేయాల్సింది తల్లిదండ్రులేనని పేర్కొన్నారు. ఆడపిల్ల బరువు కాదు, మీ కుటుంబానికి బంగారు భవిష్యత్తు అని గుర్తించండన్నారు.అనంతరం ఈ సందర్భంగా జరిగిన వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో తొమ్మిదవ తరగతి చదువుతున్న పి రమాదేవి, పి షర్మిల, 8వ తరగతి చదువు తున్న ఎం.నిఖితలు ప్రథమ ద్వితీయ, స్థానాల్లో నిలిచారు. అంతే కాకుండా డెబిట్ పోటీల్లో తొమ్మి పోటీల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న ఎం.భార్గవి, ఈ కావ్యలు, 8వ తరగతి చదువుతున్న బి.నందిని ప్రియ ఈ పోటీలో విజేతలుగా నిలిచారు. గెలుపొందిన వారికి బహుమతులను స్కూల్ హెచ్ఎం ముద్దాడ రవణమ్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ సూపర్ వైజర్ రజనీ దుర్గ, అంగన్వాడీ కార్యకర్తలు సాకేటి కుమారి, పారిశర్ల వెంకటరత్నం, వి.శశికళ, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

వాకపాడు రోడ్డు మరమ్మతులు

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండలంలోని వాకపాడు గ్రామంలో రోడ్డు మరమ్మతు పనులు చేపట్టారు. రోడ్డు భవనాల శాఖ సంబంధించి ఎస్ .రాయవరం వాకపాడు మీదుగా వయా బంగారమ్మ పాలెం వెళ్లే తారు రోడ్డు ఉంది అయితే వాకపాడు గ్రామంలోని రోడ్డు గుంతలు పడడంతో ఆ శాఖ అధికారులు సుమారు 20 లక్షల రూపాయలు విడుదల చేశారు .దీంతో గ్రామంలోని చెరువు నుండి నేవీ గేటు వరకు రోడ్డును పూర్తిస్థాయిలో మరమ్మత్తుల్లో భాగంగా రోడ్డు నిర్మాణం చేశారు . ఈ పనులను ఎలమంచిలి ఎఈ సత్యవేణి పరిశీలించారు. ఈ రోడ్డు పనులు పూర్తవడంతో రైతులు ,పలువురు వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీల్లో ఏ.బి.ఎస్ విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - పరవాడ : జీవీఎంసీ 85 వ వార్డు పరిధి గొన్నవానిపాలెంలోని ఏ.బి.ఎస్ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఇటీవల ముంబైలోని రంగోత్సవ సంస్థ నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీల్లో ఈ విద్యార్థులు 50 బంగారు, 40 రజిత, 20 కాంస్య పథకాలు సాధించారు. శుక్రవారం జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులను పాఠశాల వ్యవస్థాపకులు పి.ఎం. కొండయ్య, ప్రిన్సిపల్ యు.పద్మజ, డైరెక్టర్ యు.దీపక్, చిత్రకళ ఉపాధ్యాయుడు నాయన సురేష్ అభినందించారు.

ఘనంగా సీతారాముల తీర్థ మహోత్సవం

విశాలాంధ్ర - సబ్బవరం : మండలంలోని మల్లునాయుడుపాలెం గ్రామంలో సీతారాములు తీర్థ మహోత్సవం ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం 6 గంటల నుండి సీతారాములకు ధూప, దీప, నైవేద్యాలతో, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సీతారాములు ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి గండి దేముడుబాబు, గ్రామ సర్పంచ్ బోను దేవుడమ్మ గంగునాయుడు, గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొని సీతారాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం 6 గంటల నుండి స్వామి గరిడీలతో, చిటికెలు భజనలు తో, మహిళా కోలాటాలతో, మందు గుండు సామగ్రితో పలు సంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా తీర్థ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గొర్లి కనకరాజు, గ్రామ పెద్దలు, ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిరోధించాలి

విశాలాంధ్ర - చీడికాడ : బాల్య వివా హాలు నిరోధి ంచాలని ఐసి యస్ సీడీపీఓ శ్రీదేవి అన్నారు మండలం లోని తురు వోలు గ్రామంలో జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా ఆమె మాటా డుతూ ఆడపిల్లలపై అత్యాచారాలు బాల్యవివాహాలను నిర్మూ లించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థినిలు అంగనవాడి సిబ్బందితో బాల్యవివాహాలను నిరోధించాలని ప్రతిజ్ఞ చేయి ంచారు. గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు కార్యక్రమంలో గ్రామ మహిళా పోలీస్ గొట్టివాడ సుజాత అంగన్వాడిసూపర్వైజర్ రమణి పద్మ గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

రూ 10 లక్షలు సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారు అప్పలనాయుడుకు అందించిన మంత్రి కొండపల్లి

విశాలాంధ్ర - విజయనగరం : వైద్య ఖర్చుల నిమిత్తం రూ 10 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విజయనగరంలోని క్యాంపు కార్యాలయంలో కాలేయ వ్యాధి గ్రస్తుడైన పడాల అప్పలనాయుడుకు అంది ంచారు. బొండపల్లి మండలం దేవపల్లి గ్రామానికి చెందిన అప్పలనాయుడు గత కొంత కాలంగా కాలేయ సంబంధ వ్యాధితో బాధపడుతూ విశాఖలోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పడాల అప్పలనాయుడుకు కాలేయ మార్పిడి శస్త్రచికిత్స చేయాలని వైద్యులు సూచించారు. బాధితుడు మంత్రి సిఫార్సుతో రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వైద్య ఖర్చుల నిమిత్తం రూ౹౹ 10 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి విడుదల చేయటం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన రూ.10 లక్షలు చెక్కును మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుక్రవారం అప్పలనాయుడు కు అందించారు. సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారు పడాల అప్పల నాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మంత్రి శ్రీనివాస్ ఈ సందర్భంగా తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పడాల అరుణ, చప్పా చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండలంలో బాలిక విద్యను ప్రోత్సహిస్తూ వారికి ఆర్థిక స్వావలంబన చేకూరేవరకు విద్యను కొనసాగించాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్లు శ్రీదేవి, లక్ష్మీ అన్నారు. శుక్రవారం కస్తూర్బా మెరకముడిదాంలో గల బాలికల పాఠశాలలో వీరి ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీదేవి, లక్ష్మిలు మాట్లాడుతూ బాలికలకు ఎటువంటి సమస్య వచ్చినా స్వతహాగా ఎదుర్కొనే శక్తి వచ్చినంత వరకు బాలికలు విద్యను కొనసాగించాలన్నారు. అలాగే చదువు మధ్యలో ఆపకుండా వీరి తల్లిదండ్రులు వారి శక్తి మేరకు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆ పాఠశాల ప్రత్యేక అధికారి గౌస్యబేగం మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలికలపై జరుగుతున్న అగాత్యాలను గుర్తు చేస్తూ బాలికలు అప్రమత్తంగా ఉండి వీటిని ఎదిరించే శక్తిని ఎలా పొందలో అన్న అంశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎం ఎస్ కే నాగమణి చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ కే రాములమ్మ, కృష్ణవేణి, అంగన్వాడీ కార్యకర్తలు గౌరీ గాయత్రి అప్పలరాము తోపాటు కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

సివిల్ సప్లై హమాలీ కార్మికులకు పెంచిన కూలి రేట్లు జీవో తక్షణమే విడుదల చేయాలి

ఏపీ సివిల్ సప్లై హమాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు ముల్లు నర్సింహులు డిమాండ్

విశాలాంధ్ర - బొబ్బిలి : రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఆహార భద్రత పథకంలో సివిల్ సప్లై గోదాంలో లోడింగ్ అన్లోడింగ్ చేస్తున్న హమాలీలకు కింట్లకు 25 రూపాయల నుండి 28 రూపాయలకు పెంచిన కూలి రేట్లు తక్షణమే జీవో జారీ చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్మిక సంఘం ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఏపీ సివిల్ సప్లైస్ హమాలీ సంఘం కూలి రేట్లు పెంపు కోసం జీవోలు విడుదల చేయాలని, 2024 జనవరి నుండి డిసెంబర్ 24 వరకు పెంట్ల కు పెంచిన 25 రూపాయల నుండి 28 రూపాయలు కూలి రేట్లు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా ఏపీ సివిల్ సప్లై హమాలీ సంఘం జిల్లా కార్యదర్శి కామేశ్వరరావు పిలుపులో భాగంగా పట్టణం బొబ్బిలి సివిల్ సప్లై గోదాము వద్ద ఏపీ సివిల్ సప్లై హమాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు ముల్లు నర్సింహులు, జట్టు మేస్త్రీలు పొందూరు గోపి, మెండి నర్సింగరావు, వజ్జి నాగరాజు తదితరుల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. తక్షణమే ప్రభుత్వం సంబంధిత సివిల్ సప్లై అధికారుల ద్వారా జీవో జారీ చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

బొబ్బిలి యుద్ధంలో పోరాడిన అమరవీరులకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బేబీనాయన , బూడా చైర్మన్ తెంటు

విశాలాంధ్ర - బొబ్బిలి : తెలుగు ప్రజల చరిత్రలోనే ఎంతో ప్రాముఖ్యత పొందిన బొబ్బిలి యుద్ధం జరిగి నేటికి 268 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బొబ్బిలి గడ్డ కోసం పోరాడి, తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శత్రువులను ఎదిరించిన అమర వీరులకు, శత్రు సైన్యానికి ప్రాణాలతో లొంగకుండా రాణీ మల్లమ్మదేవితో సహా ఆత్మార్పణ చేసుకున్న వీరమహిళలకు ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన) బూడా చైర్మన్ తెంటు లక్ష్ము నాయుడు, బొబ్బిలి రాజవంశీయుల అభిమానులు కలిసి పట్టణం రాజనగర సమీపంలో బొబ్బిలి యుద్ధస్థంభం వద్ద అప్పటి యుద్ధంలో వినియోగించిన ఆయుధాలు పెట్టి ఘన నివాళులర్పించారు. మరియు పట్టణ నడిబొడ్డున తాండ్ర పాపారాయుడు విగ్రహం వద్ద, తూర్పు దేవుడు వద్ద గల రాయుడప్ప రంగారావు విగ్రహం వద్ద ఎమ్మెల్యే బేబీ నాయన ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో ఉన్న సహచర నాయకులు, బొబ్బిలి రాజుల అభిమానులు, కార్యకర్తలు పెద్దయెత్తున పాల్గొన్నారు.

ఎల్లారమ్మజాతరలో కొబ్బరిముక్కల వేలం ఖరారు

రూ.1.55 లక్షలకు విశాఖ వాసికి ఖరారు

విశాలాంధ్ర - జామి : ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదేవత జామి శ్రీఎల్లారమ్మ జాతర మార్చి నెల ప్రారంభంలో నిర్వహించనున్నారు. అందులో భాగంగా జాతరకు వచ్చే కొబ్బరి ముక్కలను తీసుకునేందుకు దేవాదా యశాఖ అధికారులు శుక్రవారం ఆలయ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించారు. ఈవేలంలో విశాఖకు చెందిన పి. సూర్యనారాయణ అనే వ్యక్తి రూ. 1.55లక్షలకు వేలంలో దక్కించుకున్నారు. జాతర 3రోజులతోపాటు అదనంగా మరో 3రోజులు పాటు ఈకొబ్బరి ముక్కలను వేలం దారుడు తీసుకునేందుకు హక్కులు పొందారు. గతేడాది జాతర 3రోజులకు రూ.67వేలుకు వేలం ఖరారు కాగా ఈఏడాది రెట్టిపు అయింది. ఈవేలం కార్యక్రమానికి గ్రామ పెద్దలు అల్లు పద్మ, వర్రిరమణతోపాటు దేవాదాయశాఖ ఇవో ప్రసాదరావు, ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, మాజీ చైర్మన్ కొత్తలి శ్రీను తదితరులు హాజరయ్యారు.

ఆయనకు ముగ్గురు...

గవిరెడ్డి, పివిజి, పైలా దారులు వేరైనా బండారు వెంటే నడక



విశాలాంధ్ర - కే కోటపాడు : మాడుగుల శాసన సభ్యులు బండారు సత్యనారాయణమూర్తి జిల్లాలో సీనియర్ రాజకీయ నాయకులు మాడుగుల నియోజక వర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తుంటారు. అమరావతి ఢిల్లీ పర్యటనలు తప్పిస్తే మిగిలిన అన్ని రోజులు నియోజకవర్గం లోనే గడుపుతారు. మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, వెలమ సంక్షేమ సంఘం చైర్మన్ పివిజి కుమార్, పైలా ప్రసాదరావు లు నిత్యం ఆయన వెంట ఉండి గ్రామాల్లో తన అనుచరులకు ప్రాధాన్యత కల్పించడానికి పోటీ పడుతుంటారని ఆరోపణలు ఉన్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికల్లో మాడుగుల దేశం పార్టీ టికెట్ కోసం మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి, పైలా, అప్పటి ఇన్చార్జి పివిజి కుమార్ తీవ్రంగా శ్రమించినా.. చివరకు బండారు బెస్ట్ అంటూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. టికెట్ విషయంలో ముగ్గురికి అన్యాయం జరిగినా పివిజి కుమార్ కు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి వరించింది. మిగిలిన ఇద్దరికి అధిష్టానం మొండి చేయి చూపింది. ఏనాటికైనా పార్టీ తమను గుర్తిస్తుందన్న ఆశతో.. దుఃఖం దిగమింగుకొని పార్టీ కార్యక్రమాలు చేపడుతున్నారు. నియోజకవర్గ పర్యటనల్లో గవిరెడ్డి పైలా పివిజి ఎమ్మెల్యే బండారు వెంట తప్పనిసరిగా నడుస్తున్నారు. బండారు కూడా తన రాజకీయ చతురతను ప్రదర్శిస్తూ ఒకరికి తక్కువ ఒకరికి ఎక్కువ కాకుండా ముగ్గురికి సమాన గౌరవం ఇస్తున్నారు. ఎమ్మెల్యే బండారు ఆధ్వర్యంలో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు కే. కోటపాడు మండలం చౌడువాడలో ఘనంగా నిర్వహించారు. 41 కేజీల కేక్ కట్ చేశారు. కేక్ కట్ చేసిన సమయంలో ముగ్గురూ పక్కనే నిలబడ్డారు. మొదటిగా కేక్ ఎవరికి తినిపిస్తారో అంటూ కార్యకర్తలు ఆత్రంగా ఎదురు చూశారు. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు బండారు చిరునవ్వుతో ముగ్గురు కేక్ కట్ చేయండి అంటూ చిన్న ముక్క తీసి పైలా నోటికి అందించారు. పర్యటనల్లో ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు ముగ్గురిని బండారు సముదాయించడం అలవాటు చేసుకున్నారు.